నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

బాధితులకు నష్టపరిహారం చెక్‌లందజేత



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విద్యుత్ షాక్ ద్వారా మృతి చెందిన గొర్రెలకు, బర్రెలకు సంబంధించి వాటి యజమానులకు విద్యుత్ శాఖ నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం తన క్యాంపుకార్యాలయంలో బాధితులకు చెక్కులను అందజేశారు. విద్యుత్ శాఖ నుంచి వచ్చిన నష్ట పరిహారాన్ని అందుకున్నవారు జమిస్తాపూర్ సత్తయ్య కు ఏడువేలు,ఒబులాయపల్లి నర్సింహులుకు రూ. 40వేలు క్రిష్ణయ్యకురూ.14 వేల చెక్కు లను అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ మద్దిలేటి, ఇంచార్జీ ఎఇ (రూరల్) వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన పురుగుల రంగయ్య(75) అనే వృద్ధుడు అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, అభిమన్యు యువసేన మండల్ ఉపాధ్యక్షులు అల్లే శ్రీనివాస్, తోట్ల లింగం గ్రామస్తులు యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సంక్షేమం కోసం పనిచేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ.... మహబూబ్ నగర్

ఖాతాదారుల సంక్షేమం కోసం పనిచేయాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్ లో "ది పాలమూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్" నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఏవిధమైన ఒడిదుడుకులు లేకుండా ఖాతాదారులకు సేవలందిస్తున్న మిమ్మల్ని అభినందిస్తున్నాను అని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే గారిని కార్యవర్గ సభ్యులు ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కండె కుమారస్వామి, కొండా చక్రధర్ గుప్త, నాగయ్య, గుండ వెంకటేశ్వర్లు, కన్నయ్య శెట్టి, నాగజ్యోతి , రామగిద్ద జ్యోతి, పుల్లా శ్రీనివాస్, బెజ్జుగం రాఘవేందర్, రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ -జడ్చర్ల /రాజాపూర్

జడ్చర్ల పట్టణం బూరెడిపల్లి చౌరస్తా జాతీయ రహదారి పై జడ్చర్ల పట్టణం పాత బజార్‌కు చెందిన కోర్పల్లి ఆంజనేయులు (50).రోజు మాదిరిగానే కూలి పని చేసుకుని ఇంటికి వచ్చి రాత్రి పది గంటల సమయంలో జం జం హెూటల్ కి వెళ్లి తినేసి వస్తానని చెప్పి వెళ్ళాడు. కుష్క తిని 11 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి కర్నూలు వెళుతున్న బస్సు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఆంజనేయులు తలకు బలమైన గాయం తగిలి అక్కడే మృతి చెందాడు ఆంజనేయులు భార్య అరుణమ్మ తన భర్త చావు కు కారమైన బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఎస్సై అశోక్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ వద్ద బైకును ఢీకొన్న లారీ రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వాసి..రాజాపూర్ మండలం కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన యాదయ్యగా గుర్తించారు.బాలానగర్ వైపు నుండి రాజాపూర్ వైపు వస్తున్న ఆయన ద్విచక్ర వాహనాన్ని ఓ లారీ ఢీకొంది.ఈ ప్రమాదంలో యాదయ్యకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద స్థలాన్ని స్థానిక పోలీసులు సందర్శించి ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు.

అతిథి అధ్యాపకులకుల నియామకానికి దరకాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోనిపాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్సుఅండ్ సైన్స్ కళాశాలలో 2024-2025 విద్యాసంవత్సరానికిగాను డిగ్రీ విద్యార్థులకు భోధించేందుకు అతిథి అధ్యాపకులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పొలిటికల్ సైన్స్ -1, కంప్యూటర్ సైన్స్-1, సంస్కృతం-1, బిఏ(ఎల్)తెలుగు-1, తెలుగు-1 పోస్టులకు గాను అర్హత కలిగిన అభ్యర్థులు జులై 1 సోమవారం సాయంత్రం 4 గంటల లోపు నేరుగా కళాశాలలో పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పీజీ లో 55 శాతం పర్సెంటేజ్ తో పాటు పిహెచ్‌డి,నెట్,సెట్,బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

గిరిజనుల ప్రాణాలను హరిస్తున్న

ఇటుక బట్టీలు

- తండా వాసుల కళ్లలో దుమ్ము కొడుతున్న బట్టీ వ్యాపారస్తులు
- గిరిజన తండాలు , గ్రామాలు బూడిద మయం
- ఇటుక బట్టీల నుండి కాలుష్యంతో రోగాల బారిన తండావాసులు
- పిల్లల మర్రి సమీపంలో ఇటుక బట్టీలు తయారీ దారుల ఆగడాలు
- జాతీయ రహదారులు, గ్రామ సమీపాన నిర్మాణాలు
- పట్టని అధికారులు ఆందోళనలో గిరిజనులు
- తండాల సమీపంను బట్టీలను తరలించాలి : మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ప్రాచీన కాలం నాటి పిల్లల మర్రికి ఆనుకొని హన్మాన్ తండ, ఎర్రవల్లి, డిగ్రీకళాశాల, బీసీ కాలనీలున్నాయి. 2000 కుటుంబాలకు పైగా 5వేల మంది గిరిజనులు నివసించే ఈ ప్రాంతంలో కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను పెట్టి గిరిజన తండా వాసుల కళ్లలో దుమ్ము కొడుతున్నారు. గ్రామాలకు తండాలకు దూరంగా బట్టీలు పెట్టుకోవాలనే నిబంధనలు తుంగలో తొక్కి బట్టీల నిర్మాణం మున్సిపల్ కేంద్రాలకు సమీపాన జరుగుతున్నా... అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వ్యాపారస్తుల ఆగడాలకు అంతులేకుండా పోయింది.బట్టీల నుంచి వస్తున్న కాలుష్యం వల్ల కళు పోవడం, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని తండా వాసులు తెలిపారు. ప్రాణాంత క్యాన్సర్ వల్ల సూర్యనాయక్ అనే గిరిజనుడు ఇటుక బట్టీల కాలుష్యం వల్లనే చనిపోయారని కుటుంబ సభ్యులు అందోళన చెందుతున్నారు. ఆవాసాల నుంచి బట్టీలను తొలగించి గిరిజనుల ప్రాణాలను కాపాడాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.







నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటుక బట్టీలు, కలప బొగ్గు వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. ప్రధాన రహదారులు, పట్టణ సమీపంలోనే ఇటుక వ్యాపారులు బట్టీలను కాల్చడం వల్ల దాని నుంచి వచ్చే కాలుష్యానికి గిరిజనులు ద్విచక్ర వాహనదారులు ఉక్కిరి బిక్కిం వుతున్నారు. ముఖ్యంగా బట్టీ నిర్మాణంలో ఉపయోగించేవి ప్రాణాంతకమైన పదార్థాలు వాడుతున్నారు. బట్టీ నిర్మాణంలో రైల్వే బొగ్గును ఉపయోగిస్తున్నారు. ఈ బొగ్గు కాలిన తర్వాత బూడిదగా మారుతుంది. ఈ బోడిద సురగాలికి లేచి తండాలు, గ్రామల మీద పడుతుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారుల కళ్లలో పడి ప్రమాదాలు జరిగిన సందర్భాలున్నాయి. వేప, తుమ్మ, నెమలి వంటి చెట్లను నరికి బట్టి కాల్చడానికి ఉపయోగిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం నిషేదించిన చెట్లను సైతం కాల్చి బూడిద చేస్తున్నారు.కాలిన బూడిద ప్రజల ప్రాణాంతకంగా మారుతోంది. బ్రాయిలర్ మిల్‌లో ఉపయోగించే బూడిద ఇంకా అత్యంత ప్రమాదకరమని చెప్పవచ్చు. వీటితో పాటు వరిపొట్టు సైతం బట్టీలను కాల్చడానికి ఉపయోగిస్తారు. బట్టీలు కాల్చిన తర్వాత వచ్చే బూడిద, పొగ ఆవసాలపైకి వచ్చి ఆనారోగ్యాల బారిన పడేలా చేస్తున్నాయి. కళ్లలో పడి అనేక మందికి కంటి చూపు తగ్గిపోయిన సందర్భాలున్నాయి.హన్మాన్ తాండ, ఎర్రవల్లి, కాలనీలోని గిరిజనులు నిత్యం బట్టీల పొగ, బూడిదతో బాద పడు తున్నారు. ఇక్కడ 50 కుటుంభాలుంటాయి. నిత్యం వచ్చే పొగ వల్ల ఏగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వండుకున్న ఆహారం, తాగే నీళ్ల మీద బూడిద పడుతోంది. బొగ్గు బూడిద వల్ల ఆహారం కలుషితంగా మారుతోంది.

మా తండాలనైనా మార్చండి ... లేక బట్టీలనైనా తరలించండి

తండా వాసులం ఇక్కడ నివసించలేక పోతున్నాం. గాలి వచ్చిందంటే చాలు మాఇళ్లు బూడిదతో నిండిపోతున్నాయి.ఇప్పటికైనా ఇటుక బట్టీలను తరలించి మా బతుకులను కాపాడండి.

శంకర్ నాయక్ మాజీ సర్పంచు, హన్మాన్‌తాండ, మహబూబ్‌నగర్ మండలం

పరిశీలిస్తాం.. సమస్య రాకుండా చూస్తాం.

ఆవాసాల మధ్య ఇటుక బట్టీలు ఉండటం సరికాదు. నేను మా సిబ్బందిని పంపి ఏమి జరుగుతుందో తెలుసు కుంటాను. గ్రీన్ అండ్ క్లీన్ ద్వారా మున్సిపాల్టీ వారు సైతం చర్యలు తీసుకోవాల్సింది. ఇద్దరి సహకారంతో వెంటనే తండా వాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.

కాన్సీరాం, ఎంఆర్ఓ మహబూబ్‌నగర్ మండలం

ఊపిరితుత్తల వ్యాధులు, జీర్ణకోశం, క్యాన్సర్ వంటి రోగాలు వస్తున్నాయి.ఇప్పటికే తండాకు చెందిన సూర్యనాయక్ క్యాన్సర్‌తో చనిపోయాడు. దుమ్ము, దూళి, పోగతో ఇక్కడ పెళ్లిలు, పేరంటాలు సైతం చేసుకోవడం లేదంటేసమస్య ఎంత తీవ్రంగా ఉందో మనకు అర్థం అవుతోంది.

ముఖ్యం గా ఉమ్మడి జిల్లాలో 650 ఇటుక బట్టీలు ఉన్నాయి. 100కు పైగా కంపెనీ బట్టీలున్నాయి. ఇక్కడ అధికారుల నుండి అనుమతులు లేకున్నా బట్టీలు కాల్చుతారు. మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇవేవి పట్టించుకోరు. విలువయిన చెట్లను నరికి బొగ్గుగా మార్చినా...కిమ్మనడం లేదు. మాఫియాకు అధికారులతో చీకటి ఒప్పందం కుదుర్చు కున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇంకా ఇటుక బట్టీల్లో మైనర్ బాల బాలికలతో పనులు చేయిస్తున్నారు. ముఖ్యంగా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వడం లేదు. ఇన్ని అనార్థాలకు కారణమైన బట్టీలను ఇప్పటికైనా ఊరికి తండాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇటుక బట్టీలను తొలగించుకపోతే ఆందోళన చేస్తాం.



తండాలు సమీపంలో బట్టీలు ఉండటం వల్ల గిరిజన వాసులు ఆనారోగ్య బారిన పడుతున్నారు. వీరికి అనేక రోగాలు వస్తున్నాయి. అందుకే తండాల మధ్యన ఇటుక బట్టీలు పెట్టడం చట్ట విరుద్ధం. బట్టీల నుంచి వచ్చే బూడిద,పోగవల్ల గిరిజనులు ఇక్కడ నివసించలేక పోతున్నారు. ఇప్పటికైనా ఇటుక బట్టీలను తరలించాలి.

కడియాల మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

జులై మొదటివారంలో వన మహోత్సవం

- కలెక్టర్ జి.విజయేందిర బోయి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

జులై మొదటి వారం లో వజ్రోత్సవ వన మహోత్సవం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున జిల్లాలో మొక్కలు నాటుటకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.గురువారం మహబూబ్ నగర్ పట్టణంలో కేసీఅర్ ఏకో పార్క్ లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జిల్లాలో వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో 30 లక్షల 87 వేల మొక్కలు నాటుటకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని నర్సరీ లు,నర్సరీల్లో మొక్కల లభ్యత పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 441 జి.పి. నర్సరీ లు,9 అటవీ శాఖ నర్సరీ లు,మున్సిపాల్టీల్లో 6 నర్సరీ లలో మొక్కలు అభ్యంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.జిల్లా కు నిర్ణయించిన లక్ష్యం ను వివిధ శాఖల వారీగా విభజించి లక్ష్యాలు కేటాయించినట్లు ఆమె



తెలిపారు.జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖలు కేటాయించిన లక్ష్యం ప్రకారం జులై మొదటివారంలో నిర్వహించే వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డిఎఫ్ఓ సత్యనారాయణ, డిఅర్.డి.ఓ నర్సింహులు,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,మున్సిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

రేపు జగన్నాథ్ రెడ్డి 5వ వర్ధంతి

నవతెలంగాణ- జడ్చర్ల



గ్రామ మాజీ ప్రథమ పౌరులు ఇప్పల పల్లి జగన్నాథ్ రెడ్డి రాజాకీయంగా తనదైన ముద్ర వేసుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలకు కృషి చేసిన వ్యక్తి. గ్రామ ప్రజల గుండెల్లో మెదులు తూనే ఉన్నారు. అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవ ంతుని ప్రార్థిస్తూ రేపు ఉదయం 11గ,,లకు వారి వర్ధంతి ఉంటుందన్నారు. సంద ర్భాగా కుటుం బ సభ్యులచే కళ్లేపల్లి గ్రా, ప్రాథమి కొన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయబడును. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డిహజరుకానున్నట్లు తెలిపారు. పెద్దలు, నాయకులు తప్పక హజరు కావాలని తెలిపారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీనీ సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ బీజె రావును వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులను సస్పెండ్‌ను నిరసిస్తూ గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వీసీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎస్.ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలలో విద్యార్థులకు సమస్య వస్తే నిరసన చేయడం నేరమా అని ప్రశ్నించారు. నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా అనివారు ప్రశ్నించారు. నిరసన తెలిపితే యూని వర్సిటీ నుంచి వెలివేసి హక్కు మీకు ఎవరిచ్చారు అనివారు అడిగారు. విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మద్దతు. తెలియజేస్తుందన్నారు. సస్పెన్షన్ ఎత్తివేయ కుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం. నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను,విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూని వర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదు గురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు. ,నీట్‌లో ప్రశ్నార్ధకంలో పడనున్నాయి. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజ మాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూని వర్శిటీలో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని, అణచి వేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి. ప్రజాస్వామ్య వాదు లందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్య మానికి మద్దతు తెలపాలని కోరు కుంటున్నాము. కార్యక్ర మంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, సాయి ,మణికంఠ, దస్తప్ప పాల్గొన్నారు.



ప్రజా పాలనలో పారదర్శకత్వే అత్యంత ప్రామాణిక్యం : మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- కందనూలు

ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు గౌరవంతమైన పాలన అందించేందుకు అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఐడిఓసి సమావేశం మందిరంలో జిల్లా అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,గోరేటి వెంకన్న,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నీటిపారుదల, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, మెడికల్ కళాశాల, విద్యుత్, పౌరసరఫరాలు, మిషన్ భగీరథ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలని మంత్రి సూచిం చారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి గొప్పదన్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, డాక్టర్లు మంచి పేరు తెచ్చు కోవాలని కోరారు. మెడికల్ కాలేజీకి జిల్లా ఆస్పత్రికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు.

శాసనమండలి సభ్యులు

కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ... ప్రతిరోజు తనకు వద్దకు వచ్చే 100 మంది రైతుల్లో ఎక్కువమంది ధరణి సమస్యలపైనే వస్తున్నారని, ధరణి సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా వారి సమస్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బిజినపల్లి మండలం లోని ఎన్నికల ముందు హడావిడిగా మార్కండేయ ఎత్తిపోత పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభిం చిందన్నారు. ఏడు నెలల గడిచిన ఇంతవరకు ఎలాంటిపురోగతి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ

మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల అయ్యే ప్రతి నీటిని జిల్లాకు రైతాంగానికి వినియోగించాలంటే ప్రతి నియోజకవర్గంలో ఐదు టీఎంసీల నేటి నిలువల కోసం ఒక రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ కెనాల్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. డిండి లిఫ్ట్



ఇరిగేషన్ నుండి కృష్ణానది నుండి ఎత్తిపోసిన నీరు మళ్లీ కృష్ణా నదిలోకే వెళుతుందని తద్వారా విద్యుత్ ఖర్చు వృధా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, ప్రతిరోజు రైతులు తనతో వాగ్వివాదం చేస్తున్నారని, రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు పరిష్కారాన్ని త్వరతిగతన చర్యలు చేపట్టాలన్నారు. ధరణిలో కొంతమంది పట్టా రైతుల భూములు ఇళ్ల స్థలాలుగా చూపిస్తున్నాయని, వాటిని రెవెన్యూ అధికారులు సరి చేయాలని చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించి అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరేలా అధికారుల కృషి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

నాగర్ కర్నూల్ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో మొన్న గాలివానకు 200 కు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. కొంతమంది ఎఈలు ప్రజా ప్రతినిధులు చెప్తే వినాలని ధోరణిలో ఉన్నారని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగు తుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, చీర్ల శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, శాఖల జిల్లా అధికా రులు, ఆర్డీవోలు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాలల్లో పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- ఆత్మకూర్



గ్రామాలల్లో పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం ఆత్మకూరు, మదనాపూర్ మండలాల కార్యదర్శిల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.గ్రామాలల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు రోడ్లు శుభ్రపరచడం, కాలువలు శుభ్రపరచడం చేయాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ల సర్వే పూర్తి చేయాలని, హరితహారం ప్రారంభించాలన్నారు. మరుగుదొడ్ల వివరాలు సేకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుజాత, పంచాయతీ అధికారి నర్సింగరావు, మదనాపురం ప్రత్యేక అధికారులు, ఆత్మకూర్ మదనపూర్ ,రెండు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలి: కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి రూరల్



జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ తనచాంబర్‌లో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువుల. కొరత లేకుండా చూసుకోవాలని ఆయన సూచిం చారు.దీనికి స్పందించిన వ్యవసాయ అధికారులు జిల్లాలో సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ,వ్యవసాయ ఏడీలు మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -వనపర్తిరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వ అవార్డు ఇచ్చుటకు గాను చేనేత కళాకారులు డిజైనింగ్ వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారుల నుండి 2024 సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానించనున్నట్టు సహాయ సంచాలకులు చేనేత ,జోలి శాఖ పి గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు 25వేల నగదు పురస్కారం ప్రశంసా పత్రం మెమెంటో తో పాటుగా శాలువా సత్కారం జరుగునని చేనేత కళాకారులు పోచంపల్లి, ఇక్కత్ గద్వాల చీరలు, నారాయణపేట చీరలు ,డ్రెస్ , జనరల్ వెరైటీస్ లో నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. అవార్డుకు దరఖాస్తు చేసుకొనుటకు చేనేత వృత్తిలో అత్యంత నైపుణ్యం కలిగి ఉండి 31 12 2023 నాటికి 30 సంవత్సరాల వయసు దాటి ఉండవలెనని చేనేత వృత్తిలో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండినవారు అర్హులన్నారు. డిజైనింగ్ కేటగిరీ కింద డిజైనర్ వయసు 31 12 2023 నాటికి 25 సంవత్సరాల వయసు దాటి ఉండవలెనని డిజైనింగ్ లో ఐదు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండవలెనని ఈ అవార్డు కొరకు స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ చె రాష్ట్ర స్థాయి కమిటీ వారికి ప్రతిపాదనలు పంపబడునని తెలిపారు అర్హులైన చేనేత కార్మికులు సహాయ సంచారకులు చేనేత మరియు జోలి శాఖ జోగులాంబ గద్వాల కార్యాలయం సంప్రదించి దరఖాస్తులను పొంది అట్టి దరఖాస్తు తో పాటు వారు తయారుచేసిన పూర్తి వస్త్రమును చేనేత జోలి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఎంపికకు దరఖాస్తు చేసుకున్న డిజైన్ ను గతంలో ఎవరు కూడా తయారు చేసి ఉండకూడదని నమూనా కొరకు పంపించు వస్త్రము పూర్తిగా ఉండవలెనని నమూనాను ఎవరికి అమ్మకములు జరపరాదు మరియు అమ్మబడిన నమూనాను దరఖాస్తుదారుడు నుంచి స్వీకరించబడదని తెలిపారు, వస్త్రము తానే స్వయంగా మగ్గంపై తయారు చేసినట్లుగా డిజైన్లు తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ ధృవీకరణ పత్రముల సమర్పించవలెనని సమర్పించినటువంటి నమూనా ను అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంచాలకులు చేనేత జౌళి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వారు నెరుగా సంబంధిత చేనేత కళాకారునికి డిజైనర్ పోస్ట్ ద్వారా పంపించబడునని ముందుగా పంపించుటకు వీలుపడదని ఈ అవార్డుల దరఖాస్తుల స్వీకరించుటకు చివరి తేదీ జూలై 5 వరకు ఉంటుందని ఆయన తెలిపారు

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు సైబర్ మోసగాళ్ల భారీ నుండి డబ్బులు పోగొట్టుకోకుండా ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ ను గురువారం నాడు ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్ ల పై క్లిక్ చేయరాదని ఆమె తెలిపారు సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీలు తగిలిందని, లోన్లు ఇస్తామని ,ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే టటువంటి మెసేజ్లకు స్పందించకూడదని ఆమె తెలిపారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడే డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 1930 లేదా డయల్ 100 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. డబ్బులు పోగొట్టుకున్న విషయంపై ఫిర్యాదు చేయాలన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా పోయినటువంటి డబ్బులు ఇరవై నాలుగు గంటల లోపు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ వాడే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు ,సైబర్ క్రైమ్ డీఎస్పీ,ఎస్ బి రత్నం, ఇన్స్పెక్టర్ శ్రీను ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ సాగర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టిన స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ ను గురువారం మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి అడ్డాకుల మండలం లో హైవేపై కలసి ఆయనకు సంఘీభావం తెలుపుతూ ఆయనను అభినందించి శాలువాతో సన్మానించారు. కృష్ణ సాగర్ తో కలిసి చెట్లను నాటారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ వాయు కాలుష్యం మహోన్నత కార్యక్రమంలో మన వంతు బాధ్యతగా వారికి సంఘీభావంగా తెలిపారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం

నవతెలంగాణ- వీపనగండ్ల

అంగన్వాడి కేంద్రాలలో మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టిక ఆహారం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ అన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో అంగన్వాడి చిన్నారులకు బరువు, ఎత్తు కొలతలను అంగన్వాడీ కార్యకర్త పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసిన పౌష్టికాహారాన్ని పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భవతులు, చిన్నారులకు మెనూ ప్రకారం అందించాలని కోరారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుగుణమ్మ, ఆశ కార్యకర్త ఉషారాణి, ఆయాలు, లక్ష్మి, లక్ష్మమ్మ పోస్ట్ మెన్ జానకి రాముడు గ్రామస్తులు కల్యారి మహేష్, వెంకటేష్ , చిన్న బొజ్జన్న, పరమేష్ పాల్గొన్నారు.



అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

- కలెక్టర్ ఆదర్శ సురభి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ పై ఇంజనీరింగ్, విద్యాశాఖ గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల 329 పాఠశాలలను ఎంపిక చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి మండలానికి మూడు చొప్పున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని ఏ పాఠశాలల ఏ తేదీన పూర్తి చేసి ఇస్తారు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కార్యనిర్వాహక ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటిని మండల విద్యాధికారులు పరిశీలించి ప్రధానోపాధ్యాయుని తో కలిసి పని సంతృప్తికరంగా పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు.

పనులు పూర్తి అయిన వాటికి అన్ని డాక్యుమెంట్లతో ఎంబీ లు సమర్పించాలన్నారు. పనులు ప్రారంభం చేయకముందు పని పూర్తి అయ్యాక ఉన్న ఫోటోలు విధిగా జత చేయాలని తెలిపారు ఏకరూప దుస్తులపై సమీక్షిస్తూ విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు ఇచ్చేయాలని పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఏకరూప దుస్తులు ఇచ్చినవి ఇవ్వకుండా మిగిలి ఉన్న దుస్తుల వివరాలు ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచి గంగ్వార్, పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీర్ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ దేశ్యా నాయక్, డీఆర్డీఏ పీడీ ఉమాదేవి, విద్యాశాఖ అధికారులు డీఇలు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం పాట ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్
- బొగ్గు గనులనుప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అప్పగించాలి



నవతెలంగాణ- పానగల్

బొగ్గు గనుల వేలం పాట ఆపాలని బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అప్పగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం) పానగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ దేశంలో 500 బొగ్గు గనులు ఉండగా ఇప్పటికే 300 ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కారు చౌక కు కట్టబెట్టారని తెలిపారు. నేడు 67 బొగ్గు గనులను వేలంపాట ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ గుర్తు పెట్టుబడిదారులకు వేలం పాట ద్వారా అప్పగించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. దీని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గనులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులను కట్టబెట్టడాన్ని పదో విడత వేలం ప్రక్రియ మొదలు పెట్టారని, రాష్ట్రానికి చెందిన జి కిషన్ రెడ్డి గనుల శాఖ పదవి చేపట్టగానే తెలంగాణకు తీరని అన్యాయం చేయబోతున్నారని విమర్శించారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం శోచనీయమని పేర్కొన్నాడు. కేంద్ర బీజేపీ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భగత్ ,జి వెంకటయ్య జములయ్య, నరసింహ ,మన్యం ,యాదగిరి, నాగేష్ కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింసకు కారణమవుతున్న బెల్టు షాపులను ఎత్తివేయాలి

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళలపై హింసకు కారణమవుతున్న బెల్టు షాపులను ఎత్తివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం ఎం ఉమా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షు రాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మహిళలు, చిన్నపిల్లల పైన అత్యా చారాలు ,హత్యలు, హింసలకు, కారణమవు తున్నటువంటి బెల్టు షాపులను నిషేధించాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పైన ఉక్కుపాదం మోపుతున్నా మని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారని దానికి గాను ఆమె హర్షం వ్యక్తం చేశారు .వనపర్తి జిల్లాలో ఉన్న బెల్టు షాపులపై సర్వే చేసి అధికారులకు తెలియజేస్తామని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పొదుపు గ్రూపులకు పావళ వడ్డీ రుణాలకు సంబంధించి ప్రభుత్వం నుండి విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అభ్యాసం పథకానికి విధి విధానాలు రూపొందించి గతంలో కట్టిన వారి వివరాలు, ప్రభుత్వం వద్ద ఉన్న టు వంటి వాటి ఆధారంగా కొనసాగించాలని కొత్తవారికి కూడా ఈ పథకంలో అవకాశం కల్పించాలని ఆమె కోరారు. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు, మేనేజర్లు , పొదుపు గ్రూపు సభ్యులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె అన్నారు వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆసుపత్రులలో టెస్టులు మందులు ఇవ్వాలని గురుకుల పాఠశాలల్లో బాలికలకు భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ లక్ష్మి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈ సమస్యలపై పూర్తిస్థాయిలో సర్వే చేసి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని కమిటీ సభ్యులందరూ గ్రామాల్లో జరిగే సర్వే కార్యక్రమాలలో పాల్గొనాలని ఆమె కోరారు ఈ సమావేశంలో సాయి లీల, రేణుక ,మంజుల ,భాగ్య, చిట్టెమ్మ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌సీయూ వీసీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కమిటీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో హెచ్‌సీయూవీసీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా ప్రశ్నిస్తే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా ,మళ్లీ రోహిత్ వేముల రోజుల్లోకి యూనివర్సిటీ వెళ్లిందని ఆయన అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విసి గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ విద్యార్థి సంఘం నాయకులను ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తంగా ఐదుగురిని క్యాంపస్ నుండి సస్పెండ్ చేస్తూ మరో ఐదు మంది విద్యార్థులకు పదివేల రూపాయల ఫైన్ వేస్తున్నట్లు యూనివర్సిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ విషయంపై నిరసన తెలిపినందుకుగాను విద్యార్థుల పైన పోలీసులు కేసు పెట్టడమే కాకుండా విద్యార్థులు యూనివర్సిటీ నుంచి వెలివేస్తూ సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నదని ఇది దారుణమైన చర్య అన్నారు. సస్పెన్షన్ వల్ల విద్యార్థుల చదువులు స్కాలర్షిప్ అన్ని ప్రశ్నార్థకంలో పడనున్నాయని ఇదే విశ్వవిద్యాలయంలో 8ఏండ్ల కిందట రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్సిటీ యాజమాన్యం కారణం అయిందన్న విషయం అందరికి తెలుసన్నారు. యూనివర్సిటీలో మళ్లీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని అణిచివేతను ఎలుగెత్తి చాటి చెప్పన్నాయని తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. తీవ్రంగా ఖండించి త్వరలో జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలిపాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా కమిటీ సభ్యులు భరత్ సాయి కుమార్ ,స్వాములు ,వెంకటేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

పదోన్నతుల్లో మిగులు పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

వనపర్తి రూరల్ : పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఉపాధ్యాయుల పదోన్న తుల ప్రక్రియ కొనసాగుతుందని టీఎస్ యూటీఎఫ్ గోపాల్పేట మండలం ప్రధాన కార్యదర్శి ఈ సూరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చినప్పటికీ ఒక్కొక్కరికి రెండు మూడు సబ్జెక్టులలో పదోన్నతులు లభించాయన్నారు.దీని ఫలితంగా మిగిలిన వారికి పదోన్నతులు లభించక తీవ్ర నిరాశలో ఉన్నారని ఒక ఉపాధ్యాయునికి గణితం ఆంగ్లం పిఎస్ హెచ్‌ఎం గా పదోన్నతి లభించిందని అనుకో ఈ మూడింటిలో సదరు ఉపాధ్యాయుడు ఏదైనా ఒక పోస్టులో పదోన్నతి పొందుతారు. దీనివల్ల మిగిలిన రెండు పోస్టులు ఖాళీగా ఉంటాయన్నారు. దీని ఫలితంగా ఆ పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉండడమే కాకుండా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పదోన్నతి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం దీనిపై స్పందించి మిగిలిన పోస్టులలో పదోన్నతులు ఇవ్వాలన్నారు. తర్వాతనే బదిలీల ప్రక్రియ నిర్వహించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఫైనాన్స్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

వీపనగండ్ల : ఫైనాన్స్ వడ్డీ వ్యాపారిపై చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించాలని బాధితులు మండల డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు. బాధితులు తెలిపిన బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బోల మోని, ఆంజనేయులు తండ్రి బాబు వలస వెళ్లి పెబ్బేరు పట్టణంలో అత్తగారి నివాసంలో ఉండి , భార్య చంద్రకళ తో పాటు బావమరిది గోనెల సురేష్ తండ్రి కొండన్న కలిసి వడ్డీ వ్యాపారం ఫైనాన్స్ చేసే వారని తెలిపారు. గోవర్ధనగిరిలో 22 కూలితో లక్షల రూపాయలు అప్పులు తీసుకొని వడ్డీ వ్యాపారం చేసేవారని రెండు నెలల నుంచి అసలు వడ్డీ ఇవ్వకుండా పారిపోయారు. గ్రామానికి చెందిన బాధితులు గూడెం సాయిలు, విజయ్ కుమార్, ఆకుల బీసన్న, మదగం కురుమన్న, ముంత కురుమన్న కొట్టెం లక్ష్మయ్య, కుమ్మరి నాగన్న, రాముడు,బోరెల్లి చంద్రమ్మ పలువురు పేర్కొన్నారు. గోవర్ధనగిరి లో ఉన్న సర్వే నెంబర్313లోమూడు ఎకరాల 20 గుంటల భూమిని సొంతఇల్లు అమ్మే నాడబ్బులు లేదా మీకైనా వాటల లెక్కన అప్పజెప్తానని నాడు చెప్పడం జరిగిందన్నారు. అనేక సార్లు వారిని అడిగిన డబ్బులు ఇవ్వలేదని, ఫోన్ చేసిన ఎత్తకుండా,స్విచ్ ఆఫ్ చేయడం జరిగిందన్నారు. ముగ్గురిపై చర్యలు వారు కోరారు.

ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జుబ్బార్
- రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సీజన్లో విత్తనాలివ్వాలి



నవ తెలంగాణ- పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జుబ్బార్ అన్నారు. పాన్గల్ మండల కేంద్ర లో గురువారం సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు రైతు బంధు, రుణమాఫీ, సంక్షేమ పథకాలు, విత్తనాలు, మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు .ప్రధానంగా బీజేపీ పాలను ప్రజలకు ఇచ్చిన హామీని, అమలు చేయలేదున్నారు. కార్పొరేట్ శక్తులు రాయితీలు చెల్లించి ప్రజల మీద భారం పడుతుందని గుర్తు చేశారు. ప్రైవేట్ సంస్థలను ప్రవేటికరణ చేయడంతో నిరుద్యో సమస్యలు, కార్మిక రైతులు నష్టం పోయే ప్రమాదం ఉందని వారు గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసేదాకా ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సమస్యలు పెండింగ్ లో ఉందని వారు గుర్తు చేశారు పానగల్ మండలంలో2 25 ఎకరాలు పోడు భూములు సాగిస్తున్న రైతులకు ఎకరా భూమి కూడా పట్టా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సమస్యల సాధనకోసం ప్రతి పార్టీ సభ్యులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జమ్మలయ్య, వెంకటయ్య, భగత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుండాలి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుండాలని ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సాయి తేజ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కల్కి సినిమా విడుదల సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సాయి తేజ సహకారంతో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభాస్ అభిమానులచే రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుండాలని భయపడాల్సిన అవసరం ఏమీ లేదన్నారు. రక్తదానం చేయడం వల్ల రక్తం తీసుకున్న వారి కంటే ఇచ్చిన వారే కె లాభం ఎక్కువ అని మన శరీరంలో రక్తం శాతం 14 నుంచి ఉండరాదన్నారు. రక్తం ఎక్కువగా ఉంటే గుండెపోటు అధిక కొవ్వుతో కూడిన రోగాలు వచ్చే అవకాశముందన్నారు.కార్యక్రమంలో రోహన్ చారి,ఎంపీ ఫిరోజ్, ఫయాజ్ ఖాన్, శివ బల్వీర్, కిరణ్,శివంజి,వెంకటేష్,మన్యం,భాను,రాజు, పాల్గొన్నారు.

గొర్రెల కాపరికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ వీపనగండ్ల



మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన పోచమోని వెంకటస్వామి చెందిన 4 గొర్రె పిల్లలు విద్యుత్ షాక్ గురై గత ఏడాది మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. వారి సహకారంతోరూ. 28 వేల నష్టపరిహార చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్ర వెంకటేష్, రమేష్ గౌడ్ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ నాయకులు రాముడు, శ్రీను తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని లట్టుపల్లి గ్రామంలో బుధవారం గుమ్మకొండ పెద్ద భూషయ్య చనిపోయిన విషయం తెలుసుకొని గురువారం వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మారేపల్లి చంద్రగౌడ్ ,గడ్డం రామచంద్రయ్య ,గ్రామస్తులు భానుప్రసాద్,గుమ్మకొండ చంద్రకుమార్ ,గుమ్మకొండఎల్లయ్య, రాములు, పానుగంటి కోశయ్య తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్

శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ప్రదానం చేసిన ఎంపీటీసీ



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం ఈరట్వానిపల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలకు స్థానిక ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ గురువారం డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్ బహుకరించారు. ఎంపీటీసీ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల తాగునీటి సౌకర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి పౌరుడికి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచే విధంగా సహకరించి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కేశమోని లింగమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు రాము, గ్రామ మాజీ సర్పంచ్ లింగమయ్య, పాఠశాల మాజీ చైర్మన్ సురేష్, గ్రామం మాజీ ఉప సర్పంచ్ పూర్య నాయక్, గ్రామస్థులు రాములు, రమేష్, శ్రీశైలం, నారయ్య, తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీ మల్లేష్‌కి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, చైర్మన్, విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్న సీఎం

- ఆయన వ్యూహం అంతు చిక్కక బీఆర్ఎస్ శ్రేణుల పరేషాన్

నవతెలంగాణ -కల్వకుర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి తన రాజకీయ చతురతతో ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దీనావస్థలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి తెలంగాణ పీసీసీ పగ్గాలు చేపట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారనేది అందరికీ తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు తనదైన శైలిలో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఏ విధంగా బీఆర్ఎస్‌లో చేర్చుకున్నాడో అదే తరహాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి కేసీఆర్‌కు చెక్ పెడుతున్నారు. ఇందుకు నిదర్శనం పోచారం శ్రీనివాస్ రెడ్డి అని చెప్పొచ్చు. ఆయన మొన్నటి వరకు కేసీఆర్‌కు నమ్మిన బంటుగా ఉండి రాత్రికి రాత్రే పార్టీ మారడం చూస్తుంటే రేవంత్ రెడ్డి రాజకీయంగా ఎలా ఎత్తులు వేస్తున్నారో చెప్పకనే తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు తరహాలో రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. అడ్మినిస్ట్రేషన్ విషయంలో రేవంత్ రెడ్డి చాలా



సీరియస్‌గా ముందుకు సాగుతున్నారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నారు.

- అవినీతిని అరికట్టేందుకు ప్రయత్నిస్తున్న సీఎం..

దాదాపు పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పలు శాఖలలో అవినీతి అక్రమాలు విచ్చలవిడిగా పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఏసీబీని మరింత పటిష్టం చేశారు. ఆ శాఖకు డైనమిక్ లాంటి అధికారులను నియమించడంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు వివిధ శాఖల అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. పోలీస్ శాఖకు చెందిన అనేకమంది ఎస్సైలు, సీఐలు ఏసీబీ ట్రాప్‌లో చిక్కారు.

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి..

కల్వకుర్తి ప్రాంతానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌కు ఇప్పటికే వివిధ అభివృద్ధి పథకాలకు దాదాపు రూ.5వేల కోట్లు మంజూరు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సైతం స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని మంజూరు చేశారు. అదేవిధంగా వంగూర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి రాకతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు మారనున్నాయి. రేవంత్ రెడ్డిపై జిల్లాకు చెందిన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.



డా. ప్రవీణకు డెంటల్ వైద్యంలో ప్రతిభ అవార్డు

- 2024 ఉత్తమ ఎండోడాంటిస్ట్‌తో సత్కారం

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని హరహరి డెంటల్ ఆస్పత్రి నిర్వహిస్తున్న డా. ప్రవీణ నాయక్ డెంటల్ వైద్యంలో ప్రతిభ అవార్డు వచ్చింది. 2024 తెలంగాణ ఉత్తమ ఎండోడాంటిస్ట్ ప్రతిష్టాత్మక బెస్ట్ ఎండోడాంటిస్ట్ ఆఫ్ తెలంగాణ 2024 అవార్డుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్ సత్కరించారు. ఎండోడొంటిక్స్ రంగంలో డాక్టర్ ప్రవీణ నాయక్ దంత వైద్యంలో విశిష్ట సహకారాన్ని హైలైట్ చేసింది. దంతాల గుజ్జు, కణజాలాలకు చికిత్స చేయడంలో తన నైపుణ్యత సాధించింది. తెలంగాణ దంత సంఘంలో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు సాధించింది. పేషెంట్ కేర్, క్లినికల్ ఎక్సలెన్స్ పట్ల ఆమెకున్న నిబద్ధత, రోగులలో ఆమెకు విస్తృతమైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అండ్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండీ.మంజూర్ అవార్డు సాధించినందుకు అభినందించారు. దంత సంరక్షణ ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో ఆమె అంకితభావాన్ని వివరించారు. ఈ ప్రాంతంలో దంత ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన కృషి అభినందనీయమన్నారు. దంత సంరక్షణలో అత్యున్నత ప్రమాణాలను సమర్థిస్తానని వాగ్దానం చేస్తూ కారుణ్య, అధునాతన ఎండోడొంటిక్ చికిత్సలను అందించడంలో తన నిబద్ధతను చాటుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దంత ఆరోగ్య సంరక్షణలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఎండోడాంటిక్స్ రంగంలో ప్రేరణ, ఆవిష్కరణలను కొనసాగిస్తున్నారు. వేకప్ తెలంగాణ ద్వారా ఆమెకు గుర్తింపు, డాక్టర్ ఎండీ.మంజూర్, చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ ప్రశంసలతో పాటు, దంత వృత్తిలో రోల్ మోడల్ లీడర్‌గా ఆమె అభి వర్ణించారు.

- డాక్టర్ ప్రవీణ నాయక్ పరిచయం..

జడ్చర్ల తాలూకాలోని బాలానగర్ మండలం పిల్లిగుండు తండా, లింగాలకు వివాహం చేసుకొని వచ్చారు. అచ్చంపేటలో హరహరి డెంటల్ ఆస్పత్రి నిర్వహిస్తూరు. ఎంతోమందికి దంత సమస్యలకు ఇబ్బందులు పడుతున్న రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించినందుకు వేకప్ తెలంగాణ వారికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కోట్ల గౌతమ్‌కు అవార్డు



నవతెలంగాణ-కందనూలు

ప్రముఖ విద్యావేత్త, కవి, రచయిత, హెలెన్ కెల్లర్ 144వ జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో గురువారం నిర్వహించిన వికలాంగుల కవిత్వం విభాగంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, సహారా డైరెక్టర్ రామ్ టాగూర్ ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ హెలెన్ కెల్లర్ బదిరుల విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు రామిజాబి మొదటి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, ప్రధాన కార్యదర్శి అడివయ్య, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

భాషా పండితుల, పీఈటీ పోస్టుల అప్ గ్రేడేషన్



నవ తెలంగాణ-కందనూలు

గత 20ఏండ్లుగా ఎదురు చూస్తున్న భాషా పండితుల, పీఈటీ 10,479 పోస్టుల అప్ గ్రేడేషన్ కల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చినందుకు పండితుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గురువారం ప్రమోషన్ తీసుకొని వారంతా కొత్త పాఠశాలలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బీఈ విజయ్ కుమార్, నాయకులు నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, డీఈఓ గోవిందరాజులు ప్రమోషన్ ఆర్డర్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బీఈ.విజయ్ కుమార్, నాయకులు కొంగరి జానయ్య అందజేశారు.

ఏపీజీవీబీ మేనేజర్‌కు వీడ్కోలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌గా తమ సేవలు అందించిన రాంభూపాల్ రెడ్డి బదిలీ కావటంతో పెంట్లవెల్లి మండల నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఎంప్లాయిస్ మాట్లాడుతూ మేనేజర్ బదిలీ కావడం చాలా బాధాకరంగా ఉందని తమ యొక్క సేవలు అనుకూల స్పందన పూర్ణానీతమని వారు కొనియాడారు. కార్యక్రమంలో కొండూరు గ్రామ నాయకులు రవి, రమణ, శివకుమార్, బ్యాంక్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

'పీసీసీ అధ్యక్ష పదవి బీసీల కేటాయించాలి'



నవతెలంగాణ-కందనూలు

మంత్రివర్గ విస్తరణలో రాష్ట్ర హోంశాఖ, విద్యాశాఖ మంత్రి పదవులు, పీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్‌లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జులై మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులివ్వాలని, హోంశాఖ, విద్యాశాఖ, పీసీసీ అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో కామరెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, యాదగిరి చారి, లక్ష్మణ చారి, కృష్ణయ్య పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు దొంగలించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



అచ్చంపేట : నాగర్‌కర్నూల్ జిల్లాకు సంబంధించి ఆశ్రమ పాఠశాలలో ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలను అందులో పనిచేసే వర్కర్లు దొంగతనంగా తీసుకుపోయి పాత సామానుకు అమ్ముకున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీఓ కార్యా లయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తే.. గిరిజన సంక్షే మ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కిందిస్థాయి సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలపై అధికారుల పర్యవేక్షణ పూర్తి కరువైందన్నారు. ప్రతినెల లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ.. బాధ్యత లేకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా అధికారుల పరిరక్షణ లోపం కారణంగానే వాళ్లు ఎప్పటి నుంచో ఇలా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. సమగ్ర విచారణ చేసి జిల్లా డీటీడీఏపై, సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, సునీల్, ఆంజనేయులు, అభిరాం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- అభివృద్ధి సంక్షేమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- మీడియాకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీయూడబ్ల్యూజే-హెచ్ 143 జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ఆధ్వర్యంలో గురువారం ఆయన చాంబర్‌లో కలిసి కలెక్టర్‌ను శాల్వలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌గా నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కలిసికట్టుగా ముందుకు పోతేనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో ఏ మారుమూల ప్రాంతంలో ఏ సమస్య ఉన్న ముందుగా తన దృష్టికి తీసుకురావాలని షాయశక్తుల సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే-హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ఐజేయు జాతీయ నాయకుడు జెమినీ సురేష్, టీన్యూస్ స్టాఫ్ రిపోర్టర్ శేఖరాచారి, యూనియన్ రాష్ట్ర నాయకులు 6 టీవీ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అహ్మదుల్లా ఖాన్, సాక్షి టీవీ స్టాఫ్ రిపోర్టర్ రామ్ లక్ష్మణ్, మహమ్మద్ సాజిద్, ఫోటో జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, టియుడబ్ల్యూజే-హెచ్ 143 యూనియన్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గోవిందు బాలస్వామి, సత్యం మహమ్మద్ వాజిద్, పాలాది యాదయ్య, నమస్తే తెలంగాణ ప్రదీప్, ఐ న్యూస్ సుధాకర్ రెడ్డి, ఎంఆర్‌కే న్యూస్ రామకృష్ణ, మహమ్మద్ సాదిక్, ఏటిగడ్డ వెంకటేష్, ఉదయం స్టాఫ్ రిపోర్టర్ రమేష్, 19 టీవీ శేఖర్, సయ్యద్ రబ్బానీ, ఫోటో జర్నలిస్ట్ వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువును రాజకీయాలు వద్దు

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి
- 60లక్షల బిల్లు చేసుకొని సొంతంగా కట్టించానని మాజీ ఎమ్మెల్యే ప్రచారం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

విద్యార్థుల చదువులో రాజకీయాలు చేయకూడదని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూరు మండలంలోని కుమ్మెర, సిర్సవాడ గ్రామాల్లో నిర్మించిన పాఠశాలలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠశాలల్లో కొత్త సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. వచ్చే డీఎస్సీ



ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధి పోస్టులను భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులకు కులమతాలకు అతీతంగా చదువులు సాగేలా సీఎం రేవంత్ రెడ్డి సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యాశాఖను కూడా సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. సిర్సవాడ జడ్పీ హైస్కూల్ ప్రభుత్వ నిధుల ద్వారా వెచ్చించి నిర్మించారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈ స్కూల్ కాంపౌండ్ గోడ నిర్మాణానికి రూ.60లక్షలు బిల్లు చేయించుకున్నారనీ ఆరోపించారు. ప్రభుత్వ బిల్లులు చేయించుకొని సొంతంగా ట్రస్ట్ ద్వారా నిర్మించానని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కుమ్మెర గ్రామ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, కృష్ణారెడ్డి, మేఘ కంపెనీ మేనేజర్ పార్థసారథి, కాంగ్రెస్ నాయకులు కొండా నాగేష్, జడ్పీటీసీ సభ్యులు రోహిణి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, లక్ష్మణ్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాఠశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు గత 40ఏళ్లగా కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వల నిర్మాణ పనులను



వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి అవుతుందని ఈ మధ్యకాలంలో ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలు రావడం వల్ల ఉమ్మడి జిల్లాలో వివిధ పథకాలు సక్రమంగా అమలు కాలేదన్నారు. ఇకపై సంక్షేమ పథకాలను వేగవంతం చేసి ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఏ శాఖలోనైనా పనిచేసే అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. నెలనెలా వేతనాలు తీసుకుంటున్న అధికారులు ప్రజలకు సేవ చేయాలే తప్ప వారిని లంచాల కోసం పట్టి పీడించరాదన్నారు. కల్వకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు.

నీట్ పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్
- కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-కందనూలు

నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకాతకలు జరిగాయని రుజువైన పరీక్షతో పాటు ఎన్‌టీఏను రద్దు చేయకుండా ప్రధాని మోడీ మౌనంగా ఉండడం దుర్మార్గమన్నారు. నీట్ పరీక్షను వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఎన్‌టీఏ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్ళీ రీ ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఏర్పడుతుంది. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. వాటిని నివృత్తి చేయకుండా, ఎన్‌టీఏ ఏకపక్షంగా వ్యవరిస్తుంది. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విష



యంలో అరెస్టు చేశారు. హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన 8మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్, గుజరాత్, బీహార్ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయన్నారు. లీకేజి బాద్యులను కఠినంగా శిక్షించి, నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రాజేష్, లక్ష్మణ్, నాయకులు శివ, సునీల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ ప్రోత్సాహక రాయితీ నిధులు విడుదల

- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి తెలిపారు. రాయితీ నిధులను రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా రూ.1621.28 లక్షల నిధులు విడుదల చేశారన్నారు. జిల్లాలో 2022-23లో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు రెండో సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటె యిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ.1,13,73,075 (ఒక కోటి 13 లక్షల 73 వేల 75 రూపాయలు) మొత్తం 668 మంది రైతుల ఖాతాలో జమ చేశాము అదేవిధంగా 2023-24 మొదటి సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటె యిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ.28,87,618(28 లక్షల 87 వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు) విడుదల అయ్యాయన్నారు మొత్తం 171మంది ఆయిల్ పామ్ రైతుల ఖాతాలలో జమ చేశాము. ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేసే చేశాం. అదే విధంగా జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటలు, కూరగాయ తదితర పంటలు పండించే రైతులకు సబ్సిడీ పైన డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ 100శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 80శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందిస్తామని, అదేవిధంగా 75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను అందజేస్తామని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి చక్రపాణి తెలిపారు. ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 1400 ఎకరాల ఆయిల్ ఫామ్ పంటలు, పండ్ల తోటలకు 723 ఎకరాలు, అదేవిధంగా 1289 ఎకరాలలో స్ప్రింక్లర్ రైతులకు అందజేస్తామన్నారు. కావున అర్హత గల రైతులు రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, 1బి, పాస్ పోర్ట్ సైజు ఫోటోను తీసుకొని మీసేవ కార్యాలయంలో అప్లై చేసుకొని సంబంధిత ఉద్యాన అధికారి కార్యాలయంలో కేవలం డిడి రూపంలో చెల్లించి సమర్పించాలని కోరారు. యూనిట్లను అప్లికేషన్ సీనియార్టీ ప్రకారం అందించడం జరుగుతుంది.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా, గ్రామాల ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీ యొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 99592 26288 ఈ యొక్క ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

లంపి స్కిన్ వ్యాధి టీకాలు వేయించాలి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

పశువులకు లంపి స్కిన్ వ్యాధి(ముద్ద చర్మవ్యాధి) రాకుండా టీకాలు వేయించి తమ పశువులను కాపాడుకోవాలని పశువైద్య అధికారి శివరాజ్ అన్నారు. గురువారం మండలంలో ఆవంచ, వెంకయ్యపల్లి, బాజీపూర్, గ్రామాలలో పశు వైద్య సిబ్బంది దాదాపు 260 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి వైరస్ సంబంధిత వ్యాధి, ఒక పశువు నుంచి మరొక పశువుకి ఈగలు, దోమల ద్వారా సంక్రమిస్తుందన్నారు. ఈ వ్యాధి తెల్ల జాతి పశువులలో మాత్రమే సంక్రమిస్తుందని, ఈ వ్యాధి వస్తే వ్యాధి లక్షణాలు పశువులు అత్యధిక శరీర ఉష్ణోగ్రతను కలిగి ఉంటాయన్నారు. చర్మం మీద ముద్దలు ముద్దలుగా వాపులు కలిగి ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధి నివారణ కోసం గాట్ పాక్స్ టీకాను 1ఎం.ఎల్ చర్మం కింద ఇవ్వాలన్నారు. రోగాల బారిన పడకుండా రైతులు తమ పశువులకు ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు, నరేష్, తిరుపతయ్య, గోపాల మిత్రులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి.. సమాజ సేవే లక్ష్యంగా భావించి పేద ప్రజల పక్షాన నిలబడుతున్న జగినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆపద్బాంధ వుడని యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గోవిందు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాస్కూరి లక్ష్మయ్య(60) వారం రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న.. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తనవంతుగా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గోవిందు శ్రీనివాస్ యాదవ్, గ్రామ అధ్యక్షులు జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు హరీష్, గణేష్, అనంతరాములు, లక్ష్మయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గౌతమ్ గౌడ్ వర్ధంతి



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మాజీ సర్పంచ్ గౌతమ్ గౌడ్ 21వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు గౌతమ్ గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సతీమణి కొల్లాపూర్ వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ గౌతమ్ గౌడ్ నిరంతరం ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడిగా ఆనతి కాలంలోనే ప్రజల మనసులను గెలిచిన గొప్ప నాయకుడిగా పేరుపొందారన్నారు. కొల్లాపూర్ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు మరవలేనివి, అన్ని వర్గాల ప్రజలను వారు సమానంగా చూసేవారు అలాంటి వ్యక్తి మన మధ్యలో లేనందుకు చాలా బాధగా ఉందన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి

- గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచాలి
- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు

అచ్చంపేట : తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా చొరవ తీసుకొని మెగా డీఎస్సీ నిర్వహించాలని, గ్రూప్-2 గ్రూప్-3 పోస్టులను పెంచి నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ నియామకాలపై జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ప్రభుత్వం ఇస్తానన్న 2లక్షల ఉద్యోగాలను సంబంధించిన విధివిధానాలను ప్రకటించాలని కోరారు. 25వేల డీఎస్సీ పోస్టులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గ్రూప్-2 గ్రూప్-3 పోస్టులని పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తానన్న రూ.4వేలు నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలన్నారు. ఉద్యోగ నియమాల విషయంలో గత ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయిన నిరుద్యోగ యువతీ యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని చూపెట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది యువతీ యువకులు ఉన్నత విద్యావంతులు ఉన్న సరైన విద్య ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.

నారాయణపేట నుంచి..

విజయవాడకు డీలక్స్ బస్సు

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నుంచి విజయవాడకు డీలక్స్ బస్సు ప్రారంభించినట్లు నారాయణపేట డిపో మేనేజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట నుంచి మధ్యాహ్నం 3:20 గంటలకు బయలుదేరి విజయవాడకు తెల్లవారుజామున 3: 15 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. నారాయణ పేట నుంచి విజయవాడకు వయా మక్తల్ మహబూ బ్‌నగర్ కల్వకుర్తి, దేవరకొండ , సాగర్ , మాచర్ల , గుంటూరు ద్వారా విజయవాడ చేరుకుం టుందని, తిరిగి విజయవాడ నుంచి 10:15 గంటలకు బయలుదేరి అదే రూట్లో నారాయణ పేటకు రాత్రి 8:30 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ఈ సర్వీస్‌కు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

జులైలో నూతన చట్టాలపై వీ.సీ : డీజీపీ

నవతెలంగాణ - నారాయణపేట



జులై నెలలో అమల్లోకి రానున్న నూతన చట్టాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త గురువారం పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని మాట్లాడుతూ జులై నెలలో అమల్లోకి రానున్న నూతన చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్షా అదినియం 2023 చట్టాలపై నారాయణపేట జిల్లాలో పోలీసు అధికారులకు, సిబ్బందికి 100 శాతం శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీసులకు పూర్తి అవగాహన వచ్చేవరకు వర్క్ షాప్స్ నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, ఎస్బీ సీఐ రామ్ లాల్, డీసీఆర్బీ ఎస్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాగు చేస్తున్న..

వ్యవసాయ భూములకు పట్టాలివ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు





నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో పేద రైతులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన జిల్లా భూ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న వేయిఎకరాల వ్యవసాయాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు నేటి వరకు పట్టాలు ఇవ్వ లేదని అన్నారు. మరికల్, లింగంపల్లి, ఎక్లాస్ పూర్, పిడెంపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వ అవసరాల నిమిత్తం పేరుతో పేదలు సాగుచేసుకుంటున్నా భూములు బలవంతంగా గత ప్రభుత్వం లాగేసుకునేందుకు చూసిందని, రైతులు పోరాడి భూములు నిలుపుకున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాల కోసం గ్రామాలపై పడి పల్లెవనం స్మశాన వాటికలకు డంపింగ్ యార్డులకు వ్యవసాయ భూములను ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా గుంజుకున్నారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగుచేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు అందించాలని, రైతు బీమా, రైతు భరోసా, బ్యాంకులలో వ్యవసాయ రుణాలు, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ ఎరువులు తదితర సౌకర్యాలు పొందేందుకు ఆయా గ్రామాల రైతులకు అవకాశం కల్పించాలని కోరారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ కంసాన్ పల్లి, మరికల్, లింగంపల్లి, ఎక్లాస్ పూర్ తదితర గ్రామాలలో సాగు చేసుకుంటున్నా రైతులకు కచ్చితంగా పట్టాలు ఇప్పిస్తామని, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ భూ సదస్సు లో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన


నవ తెలంగాణ - ఊట్కూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊట్కూర్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను వైద్యశాఖ మండల అధికారులు, సిబ్బంది గురువారం సందర్శించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. నివారణ చర్యలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ భవానీ వివరించారు . అదేవిధంగా పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్ర మింగడం వల్ల విద్యార్థులకు రక్తహీనత నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రతి గురువారం ఒక మాత్రను మింగడం వల్ల రక్తహీనత రాకుండా నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు కుసుమ, ఉపాధ్యాయులు సురేష్ , అశోక్ , ఆరోగ్య పర్యవేక్షకులు మణిమాల, నరసింహులు, ఆరోగ్య కార్యకర్త కవిత, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి కార్మికుల ఆకలి గోస పట్టదా..?

- ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి
- కనీస వేతన జీవో నెంబర్ 21 అమలు చేయాలి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్



కోస్గి : అరకొర వేతనాలతో నెలల తరబడి వేతనాల కోసం వేచి చూసే ఆసుపత్రి కార్మికుల ఆకలి గోస పట్టదా అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికుల బ్రాంచ్ విస్తృత సాయి సమావేశాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులకు దాదాపు 5 నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, దీంతో కార్మికులకు పూట గడవడమే కష్టంగా మారిందని వాపోయారు. కనీస వేతనాల జీవో 21 కి గెజిట్ అయి రెండు సంవత్సరాలు గడుస్తున్న అమలు కు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 15600 రూపాయలు వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 60 తెచ్చిందని కానీ ఏజెన్సీ కాంట్రాక్టర్ పెద్ద మొత్తంలో దండు కుంటున్నారని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ లు సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. వేతనాల పెంపుకై జూలై మూడవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని అన్నారు.

కోస్గి సీ హెచ్ సీ బ్రాంచ్ ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక..

తెలంగాణ మెంటల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ నూతన అధ్యక్షులుగా డీ. కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా బీ.వెంకటేష్, ఉపాధ్య క్షులుగా గౌసియా బేగం, భీమమ్మ, సహాయ కార్యదర్శులుగా సంతోష్, లక్ష్మి, కోశాధికారిగా పీ.కృష్ణ, గౌరవ అధ్యక్షులుగా చౌడాపూర్ శ్రీనివాస్, మధు, కమిటీ సభ్యులుగా అశోక్, శ్యామల, నవీన, అను రాధ, కిష్టమ్మ, సులోచన, సావిత్రమ్మ రమేష్, సత్యప్రకాష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్

- 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రూ. 3268.21కోట్లు విడుదల

నవతెలంగాణ - నారాయణపేట

బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాలు లో 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి 31 ముగింపు నాటికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పై బ్యాంకర్ల తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పీ.ఎం.ఈ.జీ.పీ కింద యూనిట్ లు స్థాపించడానికి అర్హులైన వారికి రుణాలు అందించాలని ఆదేశించారు. గత సంవత్సరం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.సీ మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత, గ్రూప్ ద్వారా వివిధ కార్యకలాపాలకు బ్యాంక్‌ల ద్వారా రుణం మంజూరు చేయాలన్నారు. జిల్లాకు నిర్ణయించిన ఆయా కార్యక్రమాల లక్ష్యం ప్రకారం రుణం మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. వ్యవసాయ ప్రాధాన్యత రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. అనంతరం 3268.21 కోట్ల అంచనాతో రూపొందించిన 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో 23-24 గాను రూ. 1863.95 కోట్లు రుణ మంజూరు చేయడం జరిగిందని, ఇందులో అగ్రికల్చర్ కోసం రూ.1451.57, ఎం ఎస్ ఎం ఈ రంగానికి గాను రూ.125.79. మంజూరు చేయడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం 24-25 కు గాను 3268.21 కోట్లు ఇందులో రూ.2768.33 అగ్రికల్చర్ కు రూ. 252.16 కోట్లు ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయిస్తూ జిల్లా రుణ ప్రణాళిక ఏసీపీ 24-25ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మ యాంక్





మిత్తల్, ఆర్ బీ ఐ ప్రతినిధి గోమతి, నాబార్డు నుంచి షణ్ముఖ చారీ, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీఆర్డీఓ రాజేశ్వరి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్బీఐ ఏజీఎం శ్రీ అనిల్ కుమార్, డీసీసీబీసీ ఈఓ లక్ష్మయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బేటి బచావో- బేటి పడావో ..

జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టి, ప్రతి బాలికా చదువుకునేలా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో బేటి బచావో- బేటి పడావో, బచ్ పన్ బచావో ఆందోళన్, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ప్రతి బాలిక చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో బాలికా మండలిని ఏర్పాటు చేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు శిక్షణల తర్వాత ఆరు నెలలలో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష బాల్య వివాహాల నిర్మూలన కోసం చేపట్టిన అన్ని రకాల చర్యలను యధావిధిగా కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా బీబీఏ డైరెక్టర్ వినయ్ సింగ్ మాట్లాడుతూ బాలిక విద్యకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. లైంగిక వేధింపులపై సర్వే నిర్వహిస్తామని ఆయన తెలుపగా, సర్వేకు టైం లైన్ ఉందా అని కలెక్టర్ అడిగారు. 200 మందితో బాలిక మండలి ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీ.డబ్ల్యూ చైర్మన్ అశోక్ శ్యామల, జీసీడీఓ పద్మ నళిని, డీపీఓ సుధాకర్ రెడ్డి, విజయ్ కుమార్, జిల్లా మహిళా సాధికారిత సమన్వయకర్త నరసింహులు, సీడీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, చైల్డ్ హెల్ప్ లైన్, ఐసీపీఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు ఉండాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగు దొడ్లు, తాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఏఏ పనులు చేపట్టారు ? ఇంకా ఏం పనులు చేయాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 560 మంది విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న కలెక్టర్ వారి సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గురువారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏం తిన్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగారు. ఇంకా కొంతమందికి యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందలేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే, ఆయా విద్యారులకు యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలోని పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యారులతో మాట్లాడారు. పదో తరగతి లో 10 జీపీఏ ఎంతమంది సాధిస్తారని విద్యార్థులను అడిగారు. మీకు అవసరమైన వసతి సౌకర్యాలను, విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము కృషి చేస్తామని, డిసెంబర్ వరకు సిలబస్ కూడా పూర్తి అవుతుందని, చివరగా పరీక్షలు రాసి 10 జీపీఏ సాధించాల్సింది మీరే అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమె సంగంబండ రోడ్ మార్గంలోని కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అక్కడి ఎస్.ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోని 6, 8, 9, వ తరగతి తో పాటు ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో మాట్లాడి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు.ఆ పాఠశాల ప్రహరీని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూల, పండ్ల మొక్కలు పెంచాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఈ కస్తూర్బా పాఠశాలను ఒక మాడల్‌గా మార్చాలని అక్కడి ఎస్ ఓ ను సూచించారు. అంతకు ముందు కలెక్టర్ మండలంలోని ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి కొత్తగా చెప్పట్టిన నిర్మాణ పనులను తెలుసుకున్నారు. ఆ పాఠశాల లోనూ విద్యార్థులకు యూనిఫాంలు నేటికీ పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యూనిఫాంలు అందజేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఆయా కార్యక్రమాలలో పీఆర్ ఈఈ హీర్యా నాయక్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, మక్తల్ తహసీల్దారు సువర్ణ రాజు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు కాపాడటంలో ..

బ్లూ కోట్స్ సిబ్బంది ముందు ఉండాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బ్లూ కోట్స్ సిబంధికి గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధి తులకు న్యాయం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరి రక్షణలో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణలను కాపాడవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉన్నదని,పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న (వర్టికల్స్) విభాగాలలో ఉన్నటువంటి బ్లూ కోర్టు సిబ్బంది ముందు వరుసలో ఉండి ఆపద సమయంలో తక్షణ స్పందన కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. ప్రజలతో బ్లూ కోట్స్ సిబ్బంది మంచి క్రమశిక్షణ, సమయపాలన, వృత్తి పట్ల బాధ్యత, యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి అప్రమత్తంగా ఉండా లని సూచించారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న జనాభా మరియు సాంకేతికంగా అనేక మార్పులు చెందుతున్నాయి. ఈ తరహాలోనే నేరాలు బాగా పెరుగుతున్నాయి. నేరాలు అరికట్టడంలో పోలీసు వ్యవస్థలో కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోర్ట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలని అత్యవసర కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత ఎస్ హెచ్ ఓకు సమాచారం ఇస్తూ అక్కడికి వేగంగా చేరుకోవాలని అక్కడ ఎటువంటి సమస్యను రిసీవ్ చేసుకున్న సమయం, ప్రమాద స్థలం కు చేరుకున్న సమయం, సమస్య పరిష్కరించుటకు, పరిష్కారంలకు పట్టిన సమయం వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే పై అధికారులకు తెలపాలి అని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించకుంటే సంబంధిత వ్యక్తులపై శాఖపారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తమ పరిధిలోని ఉన్న పాత నేరస్తుల పై నేర ప్రవృత్తి గల వ్యక్తులు రౌడిలు, అనుమానిత వ్యక్తులు, తదితర నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు పాత నేరస్తులను తనిఖీలు చేస్తూ వారి కదలికలపై నిఘ ఏర్పాటు చేయాలని, బ్లూ కోర్ట్స్ సిబ్బంది ముందస్తు నేర నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటుచేసి ప్రతిరోజు తనిఖీ నిర్వహిస్తూ సంబంధిత ఏరియాలో గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా జనసాంద్రత గల ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్, హాస్పిటల్స్, బస్టాండ్, ఏరియాలలో విజిబుల్ పోలీస్ ఇంకా ఉండి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించాలని పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వాణిజ్యసంస్థలు కాలనీలు, అసోసి యేషన్స్, వెల్ఫేర్ అసోసియేషన్స్ మొదలగు వ్యక్తులతో కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సీసీ టీవీ కెమెరాలపై అవగాహన కల్పించి తమ ఏరియాలో పెట్టుకునే విధంగా చూడాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగా హన కల్పించాలని సూచించారు.బ్లూ కోట్స్ విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, ఎస్బీ సీఐ రామ్ లాల్, ఐటీ కోర్ టీం శ్రీనివాసులు, జిల్లా బ్లూ కోర్ట్స్, పెట్రో కార్స్ పోలీసు సిబంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా..?

- నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - ఊట్కూర్

నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని 23 గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు స్వాగత మిస్తున్నాయి ఏండ్ల తరబడి సమస్యలు పరిష్కారం నోచుకోక సమస్యలు దర్శనం ఇస్తు న్నాయి. రాబోయే రోజుల్లో సమస్యలు పరిష్కారం మవుతాయి రేపు పరిష్కారమవుతాయి అని సంవత్సరాల తరబడి గ్రామప్రజలు చూస్తున్నారు.. మండల సమావేశాలు జరుగుతున్న సమస్యలు మాత్రం పరిష్కారం కాక అలాగే మిగిలిపో తున్నాయని ప్రజల లో విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి. ఈ మండల సర్వసభ్య సమావేశంలోనైనా మండలంలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కారం కావచ్చు అని ప్రజల్లో ఆశ నెలకొన్నది. మండలంలోని కొల్లూరు గేట్ సమీపం నుంచి తిప్రస్ పల్లి గ్రామ సమీప వరకు నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వాహన దారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది సంవత్సరాల తరబడి రహదారి మరమ్మతులకు నోచుకోవటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు మండల కేంద్రం మైన ఉట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర ఆర్టీసీ బస్టాండ్ సంవత్సరాల తరబడి నిరుప యో గంగా మారడంతో బస్టాండ్ ఉన్న కిటికీలు పగిలిపోయి దిష్టి బొమ్మగా మారిపోయిందని ప్రయా ణికులు వాపోతు న్నారు మరో పక్కన ఊట్కూర్ గ్రామంలో లో బస్టాండ్ లేకపోవటంతో సంవత్సరాల తరబడి ప్రయాణికులు అంబేద్కర్ చౌరస్తాలో చెట్ల కింద టి డబ్బాల చాటున నిలబడి బస్సు రాక కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది మండల పరిధి లోని చిన్న పొర్ల గ్రామంలో చేనేత సొసైటీ భవనం లో నేత పని జరగకపోవడంతో మూత పడిపోయిందని నేత కార్మికులు వాపోతున్నారు గతంలో చేనేత నేత సొసైటీ లో దాదాపు 50 దాకా కుటుంబాలు నేతపని చేసి జీవించే వారని ప్రస్తుతం దీనికి భిన్నంగా ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు చేనేత భవనంలో నేత మగ్గాలు తుప్పు పట్టి పోయాయని గ్రామస్తులు వాపోతున్నారు ఊట్కూర్ లోని పశువుల ఆస్పత్రిలో డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. ఇన్చార్జి డాక్టర్ ఉన్న పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు. మరోపక్క పశువుల ఆస్పత్రిలో పశువుల కు నీటి ఎద్దడి లేకుండా పశువులతొట్టిలో నీరు పుష్కలంగా ఉండాలని ఉద్దేశంతో నీటి తోటి ఏర్పాటుచేసిన వాటిలో నీరు లేకపోవడంతో నిరుపయోగంగా మారిపోయిందని పశువుల పెంపకదారులు వాపోతున్నారు. మల్లేపల్లి , చిన్న పొర్ల , ఎడవల్లి, పెద్ద పొర్ల, నాగిరెడ్డి పల్లి ఓబులాపూర్, కొత్తపల్లి తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యానికి నేర్చుకోవడం లేదని, దీంతో విద్యార్థులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సంబంధిత ఆర్టీసీ అధికారులకు వినిపించిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పొర్ల గ్రామం నుంచి పులిమామిడి గ్రామానికి సౌకర్యం లేకపోవడంతో ఉన్న మట్టి రోడ్డు వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆయా గ్రామా ప్రజలు వాపోతున్నారు. కొత్తపల్లి గ్రామానికి మట్టి రోడ్డు ఉండడంతో గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో బీటీ రోడ్డు మంజూరు చేయాలని పాలకులకు విజ్ఞప్తి చేసిన నీటి వరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొంటున్నారు .అవుసలోని పల్లి గ్రామం నుంచి కొల్లంపల్లి గేట్ వరకు రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా కేంద్రానికి దగ్గర్లో



ఉన్న వల్లంపల్లి గ్రామానికి మట్టి రోడ్డు ఉండడంతో వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదని వెంటనే బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని మరోపక్క గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు పెద్ద పొర్ల గ్రామం చిన్న పొర్ల గ్రామానికి వెళ్లాలంటే చెరువు కట్ట దగ్గర వర్షాకాలం వస్తే చాలు వర్షపు నీరు నిల్వ ఉండడంతో నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని దీంతో నిత్యం విద్యార్థులు చదువుల నిమిత్తం పెద్ద పొర్ల నుంచి చిన్న పొర్ల గ్రామానికి వెళుతుంటారు వర్షం కాలం లో అలుగు పారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఏర్పడుతుందని , వెంటనే కల్వర్ట్ నిర్మించాలని ఇరు గ్రామల ప్రజలు, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు . నాగిరెడ్డిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు అలాగే చాలా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పాలకులు, అధికారులు గుర్తించి పరిష్కరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయుడికి ..

స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి

నవ తెలంగాణ - నర్వ

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎం మల్లేష్ ఎస్జీటీకి తెలంగాణ ప్రభుత్వం బుధవారం కల్పించిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సే మ్యాతమేటిక్స్‌గా పదోన్నతి లభించింది. ప్రస్తుతం మల్లేష్ నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తి స్తున్నారు. ఇంతకుముందు ఉట్కూర్ మండలం బిజ్వార్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదలీపై నర్వకు వచ్చారు. నర్వ లో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి పాఠశాలలో వివిధ రకాల కార్యక్రమాలు, కొత్త కొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు కృషి చేసి విద్యార్థులను తీర్చిదిద్దారు.విద్యా బోధనలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ఎంతో కృషి చేశారు. ప్రతి విద్యార్థి ఇంటి దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలకు తీసుకొచ్చేవారు. నర్వ పాఠశాలలో విధులు నిర్వహించి మంచి పేరును సంపాదించారు. ముఖ్యంగా పాఠశాలలో నర్వ గ్రామంలో తనకంటూ ఓ ముద్ర వేసుకొని స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందడంతో విద్యార్థుల తల్లి దండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

డీఎస్సీని వాయిదా వేయాలి

- బీఆర్ఎస్ జిల్లా యువనాయకుడు బండారి సునంద్



గట్టు : డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేయాలని బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు బండారి సునంద్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి డీఎస్సీనీ 90 రోజుల పాటు వాయిదా వేయాలని కోరారు. ఎందుకు అంటే మొన్న జరిగిన టెట్ లో దాదాపు 10 వేల మంది క్వాలిఫై అయ్యారని, కనీసం మూడు నెలల టైం ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. వాయిదా వేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్, ఉదయ్ పాల్గొన్నారు.

భరోసా నూతన భవనాన్ని పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రం లోని రెవెన్యూ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భరోసా భవనాన్ని జిల్లా ఎస్పీతోట శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ గుణ శేఖర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. రూ.2 కోట్లతో నిర్మించిన భవన నిర్మాణం పూర్తి కావచ్చినందున త్వరలో ప్రారంభించేందుకు భవనాన్ని సిద్ధం చేయాలని భరోసా ఇన్‌చార్జి ఎస్ఐ అరుణకి సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ బీమ్ కుమార్, భరోసా కో ఆర్డినేటర్ శివాని తదితరులు పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ చట్టాన్ని.. పకడ్బందీగా అమలు చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్‌వెస్లీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు, గురువారం స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో ప్రారంభమైన కేవీపీఎస్ సామాజిక శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సబ్ ప్లాన్ చట్టం నీరుగారి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ఉన్న పకడ్బందీగా అమలు చేయడం లేదని అన్నారు. రానున్న బడ్జెట్లో సబ్‌ప్లాన్ కు ప్రత్యేక నిదులు కేటాయించి దళితుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడల వల్ల దళితులకు బడ్జెట్లో కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా రావలసిన సంక్షేమ పథకాలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వల్ల సంపద కేంద్రీకరణ పెరిగి అణగారిన కులాలు, జాతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రైవేటీకరణ వల్ల దళితులకు అందుతున్న రిజర్వేషన్లు పూర్తిగా తగ్గుతాయని, దీంతో నిరంతర దాడులు ఇంకా పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జిల్లాలో సంక్షేమ వసతి గృహాలపై కేవీపీఎస్‌గా సర్వే నిర్వహించామని, సర్వేలో వచ్చిన సమస్యలపై జిల్లా అధికార యంత్రంగం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని , శిథిలావస్థలో ఉన్న భవనాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వర్కర్లను నియమించాలని డిమాండ్ చేశారు. శిక్షణ తరగతులకు కేవీపీల అధ్యక్ష కార్యదర్శులు మారెన్న, జీ.రాజు రాష్ట్ర కమిటీ సభ్యులు పరంజ్యోతి మండలాల కార్యదర్శులు ఆంజనేయులు విజయ్ కుమార్ నాగరాజు వివిధ మండలాల కార్యకర్తలు బద్రి అయ్యప్ప బజారన్న కరెప్ప అంజి తదితరులు పాల్గొన్నారు.

నిరసనను విరమించిన వైద్యులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లపై ప్రజల దాడి ఘటనపై చేపట్టిన నిరసనను విరమించుకొనాలని కలెక్టర్ బీ. ఎం.సంతోష్ డాక్టర్లను కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో ఎస్పీ శ్రీనివాసరావు, ప్రైవేటు డాక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్లపై జరిగిన దాడిని నిరసిస్తూ ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డాక్టర్లు, ప్రజలు సంయమనం పాటించాలని సూచించారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టేందుకు ఇండిపెండెంట్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టడం జరుగు తుందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోకుండా, చట్టపరంగా చర్యలు చేపట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. డాక్టర్లకు, ప్రజలకు మునుముందు ఇలా ంటి సమ స్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. చికిత్స సమ యంలోపేషెంట్ మరణించి నట్లయితే డాక్టర్లు ప్రజలకు స్పష్టంగా కారణాలను తెలియపరిచినట్లయితేఇలాంటి ఘటనలు జరగ కుండా నివారించ వచ్చన్నారు. సమ్మెను విరమించుకొని ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ సూచనల మేరకు.. ప్రైవేటు డాక్టర్లు సమ్మెను విరమిం చుకుంటున్నట్లు తెలిపారు.

చేనేత పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అందించే పురస్కారాలకు చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి ఇక్కత్, డ్రెస్, జనరల్ వెరైటీస్, నారాయణపేట, గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని చెప్పారు. వీవింగ్ కేటగిరీలో 2023 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డిజైనింగ్ కేటగిరీలో 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలని సూచించా. దరఖాస్తు చేసుకునే కళాకారులు తాము తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్ గా గద్వాలలోని ఐడీటీసీలో ఉన్న తమ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. నమూనాగా పంపే వస్త్రం అమ్మకం చేయరాదని, తయారు చేసిన వస్త్రం లేదా డిజైన్ తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, జులై 5లోగా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలుగా పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపించనున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆపరేటర్ మృతి



గట్టు : విద్యుత్ ఆపరేటింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఆపరేటర్ మృతి చెందాడు. గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ కథనం ప్రకారం.. గద్వాల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బుం దెద్దుల లక్ష్మణ్ (49) ఈయన గట్టు మండల



పరిధిలోని ఆలూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరే టర్‌గా విధులు నిర్వహి స్తున్నాడు. విద్యుత్ ఏఈ గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో లోడ్ ఎక్కువైందని కరెంటు సింగల్ ఫేస్ కి మార్చమని విద్యుత్ ఏఈ ఆయనకు సూచించారు. దీంతో ఏఈ ఆదేశాల మేరకు.. మారు స్తుండగా సబ్ స్టేషన్ లో బ్రేకర్ ట్రిప్ చేయకుండా డైరెక్ట్‌గా పెంచికల్పాడు 1/3 ఏబి స్విచ్ ఆపరేట్ చేయడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆయన భార్య బుల్లెద్దుల జయమ్మ ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి గద్వాలకి తరలించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని భార్య బుల్లెద్దుల జయమ్మ, బంధువులకి అప్పగించారు.



బొగ్గు గనులను .. సింగరేణి సంస్థకు కేటాయించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదని, సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి , కానీ వేలం ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంను ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని, క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని, అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని ఎద్దేవాచేశారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టారని, ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని అన్నారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని, రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటుకు అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలని కోరారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్ ధరలు విపరీతంగా పెరుగుతాయని అన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగంటి పోయాయని, కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని , కానీ కేంద్ర ప్రభుత్వం ఇందుకు అనుమతి ంచకుండా మోకాల డ్డుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బ్లాకు తో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణి అప్పగిం చాలని ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపు కొని కేంద్రంపై ఒత్తిడీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసన సభ తీర్మానం చేయాలని, లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు , వీ.వీ నరసింహ, ఉప్పేర్ నరసింహ, బాల కృష్ణ ,రాజు , వెంకటేష్ , పరశురాముడు , మజ్జిగ అంజనేయులు,గజేంద్ర,అయ్యప్ప,నరసింహ, మల్లేష్ పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ రెండో విడత భూ సేకరణ సందర్భంగా ఇచ్చిన అవార్డు ప్రకారం నష్టపరిహారం పెంచి ఇవ్వాలనీ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు వీవీ నరసింహ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని భరత్ మాల ఆరు రహదారుల రోడ్డు నిర్మాణం కోసం 6 మండలాల 19 గ్రామాల పరిధిలోని దాదాపు 800 ఎకరాల భూమిని సేకరణ చేశారని, అందులో భాగంగా మొదటి విడతగా మెట్టకు రూ. 4 లక్షల 82 వేలు, తరికి రూ.7 లక్షల 16 వేల నష్ట పరిహారం చెల్లించారని, రెండో విడత భూసేకరణ సందర్భంగా మెట్టకు రూ.11 లక్షల 80,000లు తరికి రూ.19 లక్షల 600లు నష్ట పరిహారంగా ఇచ్చారని అన్నారు. మొదటి విడత రైతులకు బాగా నష్టం చేసిందని, ఇచ్చిన నష్టపరిహారం రైతులకు తీవ్ర నిరాశ కలిగించింది భూముల విలువ అమాంతం పెరుగుతున్న సందర్భంలో ఇచ్చిన పరిహారంతో రైతులు నిరాశ నిస్పృహలో ఉన్నారని వాపోయారు. ఆర్ టి ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ రెండో విడత భూసేకర సందర్భంగా ఇచ్చినట్లుగా. నష్టపరిహారం మొదటి విడత భూములు కోల్పోయిన వారికి కూడా పెంచి ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు. అలాగే బావులు బోర్లుపైప్ లైన్ల కు, చెట్లు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం పెంచి ఇవ్వాలని, పొలాలకు వెళ్లడానికి సర్వీసు రోడ్లు నిర్మించాలని, బ్రిడ్జీల నిర్మాణం ఎత్తు తక్కువగా ఉండటం వల్ల రైతుల పండించిన ధాన్యాన్ని ఇతర సామాగ్రిని తీసుకెళ్లడానికి ఒక ఊరి నుంచి ఇంకో ఊరికి ప్రయాణం చేసే సందర్భంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.దీంతో వాహనాలు వెళ్లడం కష్టంగా మారుతోంది.. ఎత్తు పెంచి బ్రిడ్జీల నిర్మాణం చేయాలన్నారు. సమస్యలన్నింటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు వీవీ నరసింహ, రైతులు ఉప్పరి అంపేను , చంద్రశేఖర్ , నర్సింహులు పాల్గొన్నారు.

బ్రోకర్ల దోపిడీని అరికట్టాలని.. బ్యాంక్ మేనేజర్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో బ్రోకర్ల ప్రమేయం ఉన్నదని , దీంతో రైతులు అధిక వడ్డీకి గురై నష్ట పోతున్నారని బ్యాంకు మేనేజర్ కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ వినతి పత్రం అందజేశారు . బ్యాంక్ ఖాతాదారులను (పేద రైతులను) క్రాప్ లోన్ రెన్యువల్ చేసే సమయంలో అమాయక రైతులను అధిక వడ్డీలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. మాచర్ల బ్యాంకులో బ్రోకర్లు డబ్బాలలో కూర్చుంటూ రైతుల క్రాప్ లోన్లు రేనివల్ డేటు ముందుగానే సమాచారం మీ బ్యాంకు నుంచి తెలుసుకొని రైతులకు ఫోన్ చేస్తూ మీ రేనీవల్ డేట్ వచ్చిందని , రైతులకు ఫోన్ చేస్తూ వారిని మోసగించి పిలిపించుకొని లోను తీసుకున్న అమాయక రైతులతో రెండు రూపాయల వడ్డీ తీసుకొని నాలుగు రోజుల్లో అయిపోయే క్రాప్‌లోనుకు నెల వడ్డీ వసూలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. బ్యాంకు అధికారులతో లోపాయి కారి ఒప్పందంతో ఈ వ్యవహారాలన్నీ నడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు . అమాయక రైతులను మోసం చేస్తూ వారు అధిక మొత్తంలో దోచుకుంటు న్నారన్నారు. బ్యాంకులో ఇవ్వాల్సిన క్రాప్‌లోను దరఖాస్తు ఫారాలను బాంక్ ముందు ఆన్‌లైన్ సెంటర్లలో పెడుతూ బయట డబ్బులు పెట్టి రైతులపై భారం వేస్తున్నారన్నారు. రైతులకు క్రాప్ లోన్ ఇచ్చే విషయంలో బ్రోకర్ల ప్రమేయం 100శాతం ఉన్నదని,బ్రోకర్ల ప్రమేయం లేకుండా పారదర్శకంగా రైతులకే నేరుగా లోన్లు మంజూరు చేస్తూ రెన్యూవల్ చేయా లని, బ్యాంకు ఖాతాదారులు బ్యాంకులో తన బ్యాంకు స్టేట్మెంట్ ఇచ్చే విషయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏటీఎం మిషన్ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.బ్యాంకు లోపల ఉన్నందున ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, మాచర్ల మెయిన్ రోడ్‌లో బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటి నుంచైనా బ్యాంకుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు, వోచర్ ఫారాలు దయచేసి బయటికి ఇవ్వకుండా నేరుగా బ్యాంక్ అధికారులతో ఖాతా దారులకు ఇవ్వాలని కోరారు. బ్రోకర్లని బ్యాంకు దగ్గరికీ, బ్యాంక్ చుట్టూ కానీ రానీయకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతు ఖాతా దారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం.. శప్తభజన

నవ తెలంగాణ - ఊట్కూర్

సకాలంలో వర్షాలు పుష్కలంగా కురియాలని ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌లో ఆంజనేయ స్వామి ఆలయంలో సప్తభజన నిర్వహించారు. ఈ సందర్భంగా భజన భక్తులు శ్రీనివాస్, సునీల్, నర్సిములు, దేవేందర్, భీంషప్ప, మహదేవ్, అశోక్, శంకర్, వెంకటేష్, సోనూ, కర్ణాకర్, రాజులతో పాటు 18మంది వరణుడి కరుణ కోసం శివనామ స్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు దండు తమ్మప్ప, కొక్కు లక్ష్మణ్ , బక్కిరాము, వెంకటేష్, రోషినప్ప, తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో కూరుకుపోయి .. వ్యక్తి మృతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల /ధరూర్



బావి తవ్వుతుండగా మట్టిలో వ్యక్తి కూరుకుపోయిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో చోటుచేసుకుంది. జేసీబీ సాయంతో బావిని తవ్వుతున్నారు.. జయరాం (40) బావిలో దిగి పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో దిగిన అయ నపై మట్టి దిబ్బలు పడటంతో పీకల్లోతు వరకు మట్టిలో చిక్కుకుపోయాడు. హిటాచీ సహాయంతో దాదాపు రెండు గంటల నుంచి శ్రమించి మట్టి తవ్వకాలు చేపట్టారు. ఆచూకీ రెండు గంటల తర్వాత శవం లభ్యం కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . మృతదేహాన్ని పోస్టు మట్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు కేటీదొడ్డి ఎ స్ఐ తెలిపారు.

చదువులు ముందుకు సాగేనా..?

- ఐదో తరగతి వరకు మాత్రమే కొనసాగుతున్న పాఠశాలలు
- పై చదువులకు పక్క గ్రామాలకు..
- పలు ఇబ్బందుల్లో విద్యార్థులు
- బాల కార్మికులుగా మారుతున్న వైనం



నవ తెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని పాఠశాలల్లో సౌకర్యాలు లేకపోవడంతో చదువులు ముందుకు సాగడంలేదు. దీనికి తోడు గ్రామాల్లో కేవలం ఐదో తరగతి వరకు మాత్రమే విద్యను అందిస్తుండడంతో ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి దాపురించింది. ఆసియా ఖండంలోని విద్యలో వెనుకబడిన మండలమంటే మొదటిసారిగా గుర్తుకు వచ్చేది జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం. రాష్ట్రం ఏర్పడినా.. జిల్లాలు ఏర్పడిన కూడా గట్టు మండలం విద్యలో మాత్రం వెనుకబడిందని చెప్పవచ్చు. గట్టు మండలంలోని మొత్తం పాఠశాలలో 48 ఉన్నాయి. అందులో జిల్లా పరిషత్ పాఠశాలలు ఏడు , రెండు ఎంపీహెచ్చబ్ల్యూ పాఠశాలలో ఉన్నాయి. అంతే కాకుండా ఐదో తరగతి ఉన్న పాఠశాలలో ఎల్లందొడ్డి , బల్గేరా , మల్లంపల్లి గ్రామాల నుంచి దాదాపు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు విద్యార్థులు నడుచుకుంటూ ఆరవ తరగతి చదవడానికి మాచర్ల గ్రామానికి జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే పరిస్థితి. అంతేకాకుండా కొత్తపల్లి , చిన్నోనుపల్లి , అంతంపల్లి గ్రామాల నుంచి చాగదోన గ్రామంలోని ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలకు రోజు నాలుగైదు కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వెళ్లాల్సిందే. గంగిమనదొడ్డి, సల్కాపురం, తారాపురం, జగన్ గట్టు ఈ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆరో తరగతి చదవడానికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు దాదాపు మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం కాలినడకన వెళ్లి, రావాల్సిన పరిస్థితి. నల్లగట్టు తండా వాలుకుంట తండా దొడ్డి తండా గ్రామాల నుంచి ఆలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకునే పరిస్థితి. ఈ గ్రామాల నుంచి దాదాపు రెండు, మూడు కిలోమీటర్ల వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పాఠశాలకు వచ్చి వెళ్లే పరిస్థితి దాపురిస్తోంది. ఈ గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో పలు ఇబ్బంలు ఎదుర్కొంటూ చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామాల్లో కేవలం ఐదో తరగతి వరకు మాత్రమే పాఠశాలలో ఉన్నాయి. దీంతో కొందరు గురుకుల పాఠశాలలకు సీట్లు వస్తే అక్కడ వెళ్తారు.. కొందరు కస్తూర్బాకు.. మరి కొందరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారు. మరి కొందరు పలు సమస్యల కారణంగా పాఠశాలకు దూరమై గొర్ల కాపర్లుగా.. బట్టల షాపుల్లో, కిరణం షాపుల్లో , హోటళ్లలో, ఆడపిల్లల విషయానికి వస్తే పొలం పనులకు వెళ్లి బాల కార్మికులుగా మారుతున్న పరిస్థితులు లేకపోలేదు. జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు గట్టు మండల విద్యా వ్యవస్థ పైన దృష్టి పెట్టడమే లేదని వివిధ గ్రామ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోని పాఠశాలల వైపు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. గ్రామాలలోని ఐదో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఉంటే ఎంతో కొంత చదువుకొని కొద్ది పెద్ద వయసు వస్తుందని, అప్పటికైనా వేరే గ్రామాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి విద్యార్థులకు కొంత ధైర్యం వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా గట్టు మండలానికి కస్తూర్బా, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు . గట్టు మండలంలోని ఒక గురుకుల పాఠశాల ఉంది. దాని వలన గట్టు మండలానికి ఎటువంటి ప్రయోజనం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, అయా గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లంపూర్ , గద్వాల, ఎర్రవల్లి , అయిజ , మానవపాడు తదితర మండలాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఉంటున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అంతేకాకుండా మండలంలోని ఒక బీసీ గురుకుల తో పాటు గురుకుల ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తేనే గట్టు మండలం విద్యలో కొంతవరకైన అభివృద్ధి చెందుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు , జిల్లా అధికారులు గట్టు మండలంపై శ్రద్ధ వహించి గట్టు మండలంలో విద్యాభివృద్ధి చెందేవిధంగా చూడాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి..



పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి. గట్టు మండలంలోని గ్రామాల్లో ఐదో తరగతి వరకు మా త్రమే పాఠశాలలు ఉన్నాయి. ఆరో తరగతి చదవాల నుకుంటే ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి. సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడా ల్సిన పరిస్థితి. మండలానికి కస్తూర్బా మహిళా గురు కుల, బీసీగురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి.

- విజయ్ కుమార్, గట్టు ఎంపీపీ